నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

సోమవారం | ఫిబ్రవరి 24, 2025 | www.navatelangana.com


## ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి



నవతెలంగాణ -జడ్చర్ల

సంత్ గాడ్గే బాబా జయంతి ని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణం లో ని బిసి జాగృతి సేన కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీజాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ మహారాష్ట్ర లో పూలే తర్వాత సమాజం లోని అసమానతలను రూపుమాపి సమసమాజ నిర్మాణం కోసం ప్రజలలో చైతన్యం నింపడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రజల్లో గూడు కట్టుకున్న మూఢ నమ్మకాలను దూరం చేయడానికి దాతల సహకారం తో విద్యాలయాలు ఏర్పాటు చేసి పేదలకు నాణ్యమైన విద్యను అందించారు. అనాథలకు,అనార్థులకు అన్న వస్త్రాలు, రోగులకు వైద్యం, నిస్సహాయులకు అవాసం కల్పించడం తోపాటు, పారిశుద్ధ కార్యక్రమాలుచేపట్టి ప్రజలలో చైతన్యం కలిగించిన గొప్ప సంఘసంస్కర్త సంత్ గాడ్గే బాబాసేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఓబీసీ దళిత్ ముస్లిం సొసైటీ జాతీయ అధ్యక్షులు ఫకీర్ జహంగీర్, బీసీ జాగృతి సేన మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు,నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్ జిల్లా నాయకులు గోపాల్, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగాపూర్ బీమ్‌రాజ్,టౌన్‌ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల సహాయకార్యదర్శి చెన్నయ్య, మహేష్, చాపల శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో చించోడ్ అభిమాన్యు రెడ్డి



నవ తెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో కీ " శే "కొర్ర రాములు నాయక్ కుమార్తె స్వాతి వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ యువ నేత చించోడ్ అభిమాన్యు రెడ్డి హజరైయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్య నాయక్, మాజీ సర్పంచ్ సేవ్య నాయక్,మాజీ ఉపా సర్పంచ్ రాజు, కిషన్ నాయక్, శంకర్, లక్షణ్, కిషన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో సేవాదళ్ కు ఘనమైన చరిత్ర

- జిల్లా ఇన్‌చార్జీ వాజిద్ మహెక్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ఘనమైన చరిత్ర ఉందని ఆ సంస్థ జిల్లా ఇన్చార్జీ వాజిద్ మహెక్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో చివరి ఆదివారం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. జిల్లా ఇన్చార్జి వాజిద్ మహెక్ మాట్లాడుతూ కాంగ్రెస్ వాటిలో సేవాదళ్ కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలతోపాటు సేవా కార్యక్రమాల్లో సేవాదళ్ విభాగం ముందుండి పనిచేస్తుందన్నారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్వర్ పాషా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి వాడలో జెండా ఆవిష్కరణలు చేస్తామని అన్నారు. హర్ గావ్, హర్ గలి సేవాదళ్ నినాదంతో ముందుకెళుతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, సేవాదళ్ నాయకులు సుభాష్ ఖత్రి, అలీ, లోక్ నాథ్, సంజీవరెడ్డి, జగదీష్, వెంకటలక్ష్మి, ఉమర్, హమీద్ మహెక్, వేణురెడ్డి, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే వాడ్యాల్లో ఉచిత వైద్య శిబిరం

-పాస్టర్ కే జాను,పరిమళ రాజు

నవతెలంగాణ- మిడ్జిల్

మండలంలోని వాడ్యాల్ గ్రామంలో ఆశయం హ్యాండ్ ఆఫ్ హెూప్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పాస్టర్ కే జాను,పరిమళ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జనరల్ ఫిజిషియన్లు అని రకాల రక్త పరీక్షలు , దంత వైద్యులు కంటి నిపుణులు, బీపీ ,షుగర్ పరీక్షలు,ఎక్స్ రే, ఇసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.ఈఅద్భుతమైన అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే పరీక్షల కోసం వేల రూపాయలు ఖర్చవుతున్నాయని పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## వివాహ వేడుకలల్లో ఎమ్మెల్యే..



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భాస్కర్ చారి, కాకరజాల గ్రామంలో కాంగ్రెస్ యువత ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయక్‌ల వివాహ వేడుకలలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారిని నిండు నూరేళ్ళు ఆయు రారోగ్యాలతో సుఖసంతోషాలతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎండి ఉమర్

నవతెలంగాణ- నవాబ్ పేట



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా కాకర్జాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎండి ఉమర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎండి ఉమర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సేవాదళ్‌సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ సీనియర్ ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి, డీసీసీ మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## రాజాపూర్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం..



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రం శివారులోని బంగారు మైసమ్మ ముందు గల జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి జడ్చర్ల వైపు వెళ్తున్న ఒక కారు అదుపుతప్పి లారీని ఢీకొన్నది. బ్రిడ్జిపై లారీని ఢీకొనడంతో... పెద్ద ప్రమాదం తప్పిందని వారు అన్నారు. ప్రమాద సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉండగా.. ఎవరికి ఏలాంటి ప్రమాదం కాలేదన్నారు.దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# టన్నెల్ ప్రమాదం..రంగంలోకి నేవీటీమ్

- నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎనిమిది మందిని కాపాడడం కోసం సర్వశక్తులు ప్రయత్నం
- వాటర్ ఫ్లోటింగ్ తో సహాయక చర్యలకు ఆటంకం
- వాటర్ ఫ్లోటింగ్ కు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం
- రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్,ఎస్‌డిఆర్ఎఫ్ బలగాలు





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఇంజినీరింగ్ అధికారులతో పాటు సహాయక చర్యలు చేపట్టిన వారితో ఎప్పటికప్పుడు సమీక్ష సంఘటన జరిగిన మరుక్షణం నుండి సహాయక చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమై ఉంది.ప్రధాని మోడీ,ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. టన్నెల్ ప్రమాద ఘటనను చిల్లర రాజకీయాలు చేయకండి.పదేళ్ల పాటు పెండింగ్ లో పెట్టి ఇప్పుడు విమర్శలా,చఎస్.ఎల్.బి.సి ని బి.ఆర్.ఎస్ పాలకులు చేసిన నిర్లక్ష్యం కుడా ప్రమాదానికి కారణం అయి ఉండొచు. టన్నెల్ నిర్మాణం జరిగినా లీకేజ్ లు సర్వసాధారణం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుడా ఈ తరహా లీకేజ్ లు ఏర్పడ్డాయి.సొరంగం తవ్వకాల సమయంలో ఏర్పడ్డ లీకేజ్ ప్రమాదానికి కారణం అయి ఉండొచ్చు.టన్నెల్ ప్రమాద ఘటనలో బీఆర్ఎస్ చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు.కమిషన్ల తప్ప ప్రాజెక్ట్ ల నిర్మాణాల గురుంచి పట్టించుకోని వారు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని,ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తుందని నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం, ఆర్మీ నేవీ, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్,ఇతర ఏజెన్సీలు సమిష్టిగా పనిచేస్తున్నా యన్నారు. వేగంగా, సురక్షితంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.డీ వాటరింగ్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికుల కోసం నిరంతరం ఆక్సిజన్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. "ఆర్మీ, నేవీ, ప్రతినిధులతో సహాయక చర్యలపై సమీక్ష నిర్వహి ంచాం. టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది ప్రాణాలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది.ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.మొత్తం ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని రక్షణ చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సహాయక చర్యలకు పూర్త తెలిపారన్నారు. రాహుల్ గాంధీ ఆదివారం స్వయంగా రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తాజా సమాచారం కోరగా, ప్రధాని మోదీ ఇప్పటికే ఆయన్ను సంప్రదించి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.ప్రమాద స్థలంలో పరిస్థితి తీవ్రంగా ఉందని, నీటి ప్రవాహం సహాయ చర్యలకు ఆటంకం కలిగిస్తుందన్నారు. నీటి నిల్వలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, టన్నెల్ లోని మట్టి దిబ్బలను తొలగించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నామని వివరించారు. "టన్నెల్ లోని సహజ రాతి నిర్మాణాలు సడలడంతో అకస్మాత్తుగా నీరు, మట్టి ప్రవహించాయన్నారు. దాంతో టన్నెల్ లో 12-13 అడుగుల వరకు నీరు నిండిపో యిందన్నారు. ఇది అత్యంత క్లిష్టమైన పరిస్థితి, దీనిని పరిష్కరించేందుకు సాంకేతిక నిపుణులు రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారు,"అని ఆయన వివరించారు. మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రమాద ప్రాంతం భౌగోళికంగా క్లిష్టమైన ప్రదేశం కావడం తో భారీ యంత్రాలను అక్కడికి చేర్చడం కష్టంగా మారిం దని తెలిపారు. అయినప్పటికీ, అధికారులు ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంభించి మట్టి డిబ్బేలు తొలగించేందుకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ, విపత్తు నిర్వహణ బృందాలు, రక్షణ దళాలు సంయుక్తంగా సహాయ చర్యలు నిర్వహిస్తున్నాయని, నిరంతరం ఆక్సిజన్ పంపిణీ కొనసాగు తోందని, డీ వాటరింగ్ కోసం మోటార్లు వినియోగిస్తు న్నామని ఆయన తెలిపారు.ప్రమాదం జరిగినప్పటి నుండి, ప్రభుత్వం సహాయ చర్యల్లో నిమగ్నమై ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం జరిగిన ప్రమాదాన్ని తెలిసిన వెంటనే, తాను సంఘటన స్థలానికి చేరుకున్నానని, విపత్తు నిర్వహణ బృందాలు, ఆర్మీ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులతో చర్చలు నిర్వహించి, తక్షణమే ఎన్‌డీఆర్ఎఫ్,ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపేలా చర్యలు తీసుకున్నానని వివరించారు. శనివారం రాత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ చర్యల వ్యూహాన్ని సమీక్షించారని తెలిపారు. ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఎన్‌డీఆర్ఎఫ్ ,ఎస్‌డిఆర్ఎఫ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, పురోగతిని అంచనా వేసి, అవసరమైన సూచనలు అందించామని ఆయన చెప్పారు.ఆదివారం ఉదయం తిరిగి సంఘటన స్థలానికి చేరుకుని, ఇంజ నీరింగ్ అధికారులు, టన్నెల్ ప్రాజెక్టుకు బాధ్యత వహించే కాంట్రాక్టింగ్ ఏజెన్సీతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించా మన్నారు. సహాయ చర్యలను పర్యవేక్షించేందుకు సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా ప్రమాద స్థలానికి చేరుకున్నారని తెలిపారు. టన్నెల్ ప్రమాదాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పదేళ్లుగా ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ఆయన ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పదేళ్ల పాటు పట్టించుకోలేదు. ఇప్పుడు మాత్రం బాధ్యతను తప్పిం చుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్వహణ కంటే కమిషన్లను ప్రాధాన్యంగా చూసిన వారు, ఇప్పుడు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. టన్నెల్ నిర్మాణంలో లీకేజీల ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. సమస్యకు పరిష్కారం చెప్ప డానికి బదులుగా, అసం బద్ధమైన రాజకీయ విమర్శలు చేస్తున్నారు,"అని ఆయన దుయ్య బట్టారు.ప్రభుత్వం కార్మికుల ప్రాణాలను రక్షిం చడానికే అత్యంత ప్రాధాన్య తనిస్తోందని, సంక్షోభ సమ యంలో రాజకీయ వ్యాఖ్యలు చేయడాన్ని బీఆర్ఎస్ నాయ కులు మానుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు. "మేము ప్రాణాలను రక్షించడంపై దృష్టి సారిస్తున్నాము. ఈ కీలక సమయంలో, అందరూ సహాయ చర్యలకు మద్దతుగా ఉండాలి. బదులుగా, నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి," అని ఆయన ఉద్ఘాటించారు.

# కార్పొరేట్ల బడ్జెట్ కు వ్యతిరేకంగా గ్రామస్థాయిలో ఆందోళన చేద్దాం

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి




నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశంలో బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కార్పోరేట్ల అనుకూల బడ్జెట్ కు వ్యతిరేకంగా గ్రామస్థాయిలో ఆందోళనలు చేద్దామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కు వ్యతిరేకంగా సెమినార్ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దిప్లానాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ అధ్యక్ష వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పి. జయలక్ష్మి హాజరై ప్రసంగిస్తూ కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు గాని ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల పెరుగుదలకు గాని బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు లేవన్నారు. పైగా యాజమాన్యాలు తెచ్చిన లేబర్ కోడ్ల అమలు జరపాలన్నారు. సరళీకృత విధానాల మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించార ని, 12 గంటల పని విధానం పై ఇటీవల కార్పోరేట్లు పదేపదే మాట్లాడుతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సేవలు అందించే ఆశాలు, అంగన్వాడీ ,వీఓఏలు, మధ్యాహ్నం భోజనము, తదితర స్కీమ్ వర్కర్ల అవసరాలకు అనుగుణంగా కేటాయింపులు చేయలేదన్నారు.వారి కనీస వేతనాల విషయమై బడ్జెట్ కేటాయించలేదని, కార్మిక సంఘాల 26000 వేల వేతనం ఇవ్వాలని అడుగుతుంటే రోజుకు 178 రూపాయల వేతనం సరిపోతుందని మోడీ మాటలు విడ్డురంగా ఉన్నాయన్నారు. ధరల నియంత్రణకు విద్యా, వైద్యం నిర్వహణకు నిధులు లేవన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు చట్టబద్ధం చేసే ఎమ్మెస్పీ చట్టం తెచ్చేదే లేదని, రైతుల ఆత్మహత్యల నివారణకు బడ్జెట్ కేటాయించలేదని, సబ్సిడీల కోత పెట్టి ధరల పెరుగుదలకు కారణమయ్యే బడ్జెట్‌ను తీవ్రంగా వ్యతిరేకిం చాలన్నారు.వ్యవసాయ కార్మికుల ఉపాధి హామీ చట్టానికి గత బడ్జెట్ కన్నా నిధులు తగ్గించి మోసం చేసిందని, గ్రామీణ ఉపాధి హామీకి తీరని నష్టం చేకూర్చిందని. కార్మిక కర్షక వ్యవసాయ కూలీల ఐక్యతతో ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ గ్రామస్థాయి నుంచి పోరాటాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ ను సవరించి కార్మిక కర్షక ప్రజానుకుల బడ్జెట్ లు పొందించాలని. తెలంగాణకు బడ్జెట్లో తగిన మోతాదులో నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కార్మిక కర్షక వ్యవసాయ కూలీలంతా బడ్జెట్ కు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని బడ్జెట్‌ను వరించి తగిన నిధులు కార్మిక కర్షక ఉపాధి రంగానికి కేటాయించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈబడ్జెట్లో 7 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు కేటాయించి, అదానీ,అంబానీలప్రభుత్వంగా గుర్తింపు పొందిధన్నారు. కార్మికుల పర్మినెంట్ పిఎఫ్,ఈఎస్ఐ,రిటైర్మెంట్ బెనిఫిట్,తదితర వాటికోసం కానీ కార్మికుల అవసరాల కోసం కానీ బడ్జెట్ రూపొందా లేదన్నారు.విద్యా ,వైద్యం బ్యాంకులు, జీవిత బీమా సంస్థలను 100శాతంలను ప్రైవేటికరించ్చడానికి పూనుకుందని విమర్శించారు. ఇందులో రాజ్ కుమార్ ,చంద్రకాంత్, వీరాంజనేయులు, గోనెల ఆంజనేయులు, సాధన, మహాలక్ష్మి, భాగ్య ,భగవంతు, కేశవులు, సావిత్రి పద్మ, సాయిలు విష్ణు పాల్గొన్నారు.



# మండలానికి నూతన పోలీస్ స్టేషన్‌కు మోక్షం ఎప్పుడో!

- దాదాపు నాలుగు సంవత్సరాలు
- ఉమ్మడి మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ కొనసాగింపు..

**గత ప్రభుత్వం పాలన సౌలభ్యం కోసం మండలాలను ఏర్పాటు చేసింది.ఉమ్మడి గండీడ్ 49 గ్రామాలు ఉన్న మండలాన్ని మహమ్మదాబాద్ కేంద్రంగా 22 గ్రామాలతో మండలాన్ని ఏర్పాటు చేసింది.ఉమ్మడిగా ఉన్న పోలీస్ స్టేషన్ నేటికీ రెండు మండలాలకు కొనసాగుతుంది.ఐదేళ్లు పూర్తి కావచ్చిన మండలానికి నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై పోలీస్ శాఖ ఉలుకు పలుకు లేకుండా ఉండటం చర్చనీయాంశమైంది.**




నవ తెలంగాణ-గండీడ్

మహమ్మదాబాద్ కేంద్రంగా ఉన్నా గండీడ్ మండలం.గోవింద్‌పల్లి,గోవింద్ పల్లి తాండ,జిన్నారం, జిన్నారంతండా,పగిడ్యాల గ్రామాల నుంచి స్టేషన్ కు సుమారుగా30 కిలోమీటర్లు ఉంటుందని ఆపద సమ యంలో వెళ్లాలంటే ఇబ్బంది పడవలసిదేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర పరిస్థితుల్లో 100 కు డయల్ చేసిన పోలీసులు రావాలంటే రెండు గంటల పైనే పడుతుందని ఆయా గ్రామస్తులు తెలుపుతున్నారు. మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పడితే మండల పరిధిలోని గ్రామాలకు 20 నిమిషాల్లోపే చేరుకోవచ్చని పై అధికారులు స్పందించి వెంటనే మండలానికి నూతన పోలీస్ స్టేషనును ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా జోరు సాగుతోంది.



ఉమ్మడి గండీడ్ మండలంలో 49 గ్రామ పంచా యతీలున్నాయి. ఒకే పోలీస్ స్టేషన్ ఉండడం వల్ల రెండు మండలాల్లో రాత్రి వేళలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ఇసుక అక్రమ రవాణా జరుగు తుందని సమా చారం. అందిన సిబ్బంది సరైన సమయానికి చేరు కోలేక పోతున్నారు. మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పడితే మండలం నుండి చుట్టుపక్కల గ్రామాలు 15 కిలోమీటర్ల లోపే ఉన్నాయి. అత్యవసర పరిస్థితిలో సకాలంలో స్పందించవచ్చు. నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు పై అధికారులు స్పందించి వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.

మాచారం శ్రీనివాస్ రెడ్డి,
మాజీ జడ్పీటీసీ గండీడ్ మండలం

### శాంతి భద్రతల పరిరక్షణలలో పోలీసులపాత్ర కీలకం..



శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని గ్రామాల్లో అల్లర్లు,విధ్వంస చర్యలకు పాటుపడిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవడానికి అందుబాటులో పోలీస్ స్టేషన్లో ఉంటే సులువుగా ఉంటుందని మా గ్రామం నుండి,మండల కేంద్రానికి అయితే 10 కిలోమీటర్లు నూతన పోలీస్ స్టేషన్ ఏర్పడితే పోలీస్ శాఖ వెంటనే స్పందించడానికి అవకాశం ఉంటుంది. ఉన్నత అధికారులు స్పందించి వెంటనే నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు.

ఈశ్వరయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే తమ లక్ష్యం

- నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా భవన సముదాయం నిర్మాణం
- జెకె ట్రస్ట్ చైర్మన్ నరసింహ చారి

నవతెలంగాణ- నవాబ్ పేట

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే తమ లక్ష్యం అని జెకె ట్రస్ట్ చైర్మన్ నరసింహ చారి అన్నారు .ఆదివారం తన సొంత ప్లాటులో భూమి పూజ చేసి భవన సముదాయం నిర్మాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండల కేంద్రంలో యువత ఉన్నత విద్య అభ్యసించి నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారి కోసం స్కిల్ డెవలప్మెంట్ తో పాటు పలు రకాల ఉపాధి కల్పించేందుకు కార్యచరణ సిద్ధం చేసుకుని జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాపార కాంప్లెక్స్ భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు దీంతో పాటు 25వారం సంతలో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు, మైసమ్మ దేవాలయం ప్రాంతంలో కోతులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మ పుట్టి ఆంజనేయులు సుధాకర్ చారి టంకర నిరంజన్ పుట్టి మహేష్ రఘు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్షలు



నవతెలంగాణ వనపర్తి రూరల్

గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి నిర్వహించినటువంటి ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో గురుకుల పాఠశాలలో ప్రవేశం కొరకు ఐదవ తరగతి విద్యార్థులకు ఆదివారం నాడు ప్రవేశ పోటీ పరీక్షలు నిర్వహించారు. వనపర్తి జిల్లాలో మొత్తం 5047 విద్యార్థులకు ప్రవేశ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని. ఆదివారం నాడు జరిగినటువంటి పరీక్షకు 4904 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవ్వగా 143 మంది గై హాజరు అయ్యారని ఆయన తెలిపారు 97.17శాతం విద్యార్థులు పరీక్ష రాశారని ఆయన తెలిపారు. మర్రికుంట లోని గిరిజన గురుకుల పాఠశాల, నాగవరం తండా వద్ద అనూస్ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు.

## నేడు పీయూసీఐ జిల్లా మహాసభలు

- పీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ రాజు

నవతెలంగాణ- ఆత్మకూరు



ప్రతి సంవత్సరం నిర్వహించే జిల్లా మహాసభలు జయ పదం చేయాలని పీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిర్మాణ కార్మికులకు ఇచ్చే సంక్షేమ పథకాల డబ్బుల ను పెంచాలని నేడు తెలంగాణ ప్రగతి శీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం వనపర్తి జిల్లా 3వ సభను జయప్రదం చేయాలని కోరారు.కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడితే 1996లో కేంద్ర గవర్నమెంట్ దేశంలో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తే మన రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం కార్మికులు అనేక దఫాలుగా పోరాటాలు చేయడం వల్ల 2009లో తెలంగాణ రాష్ట్రంలో భవన మరియు ఇతర నిర్మాణ రంగా కార్మిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటు చేసిన తర్వాత కార్మికులకు ఇచ్చేటటువంటి బెనిఫిట్స్ చాలా తక్కువగా ఇస్తున్నారు కానీ కార్మిక బోర్డులో వివిధ టాక్స్ ల ద్వారా వచ్చిన డబ్బులు కార్మిక బోర్డులో వేల కోట్ల డబ్బులు నిలువ ఉన్నాయన్నారు. కానీ కార్మికులకు ఇచ్చే సంక్షేమ పథకాలు చాలా తక్కువ ఇస్తున్నారు. కాబట్టి వాటిని వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కార్మికులు అప్లై చేసుకున్న మ్యారేజ్ , ప్రసూతి , మరణం క్లెయిమ్స్ రాష్ట్రంలో వందల సంఖ్యలో క్లైమ్ పెండింగ్ ఉన్నాయన్నారు కానీ కార్మికుల డబ్బులు కార్మికులకు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర రంగాలకు కార్మిక డబ్బులను వినియోగించుకోవడం సరికాదన్నారు. జిల్లా ఏర్పడి ఇప్పటికి 10 సంవత్సరాలు అయిన రెగ్యులర్ లేబర్ అధికారులు ఏఎల్ఓ,, ఏఎల్ సి, డీసీఎల్, లేకపోవడం ద్వారా పనులు సంక్షేమ పథకాలు సక్రమంగా కార్మికులకు అందడం లేదన్నారు. అనేక దరఖాస్తు లు పెండింగ్లో ఉండడం జరుగుతుంది. కావున పైన తెలిపిన ఆఫీసర్స్ ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.కనుక సోమవారం జిల్లా కేందంలో జరిగే జిల్లా 3 వ మహాసభకు మేస్త్రీలు, కూలీలు ఇతర నిర్మాణ రంగా కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..

- ఇల్లును పరిశీలించిన మాజీమంత్రి



నవతెలంగాణ -వనపర్తి రూరల్

ఫిబ్రవరి 11న చెన్నారం గ్రామంలో బంకల జ్యోతి ఇల్లు అర్ధరాత్రి అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ అయ్యి ఇల్లు మొత్తం దగ్ధమై, ఆస్తి నష్టం సంభవించింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల విరాళం ఇచ్చి బాధితులకు ధైర్యం కల్పించారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి పరిహారం వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. ఆయన వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ చెన్నారం మాజీ ఎంపీటీసీ రాజు రెడ్డి, తన మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మండల ముదిరాజ్ సంఘం నాయకులు బుచ్చిదాస్, మండల మైనార్టీ సంఘం నాయకులు మహమ్మద్ సత్తార్, గ్రామ టీఆర్ఎస్ నాయకులు ఈశ్వరయ్య, పెద్ద రాముడు, బంకల బతుకమ్మ ఇసుక రాములు, తుమ్మలి నాగభూషి, డ్రైవర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే ఆల

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈసందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లీ యాదగిరి,మాజీ జెడ్పీటిసిలు కృష్ణయ్య యాదవ్,వంగూరు బాలమనెమ్మ, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాష,నాయకులు కావలి రాములు,అనిమోని మాసన్న యాదవ్,దేశి వెంకటేష్ యాదవ్,గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు శాంత మూర్తి,ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల

నవతెలంగాణ - మదనాపురం




మదనాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అజ్జకోలు గ్రామ కరుణాకర్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దేవర కద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం నాడు కరుణాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యానిచ్చారు.వీరి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లీ యాదగిరి,మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్,నాయకులు అనిమోని మాసన్న యాదవ్,దేశి వెంకటేష్ యాదవ్,గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు శాంత మూర్తి,నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- పట్టణ ముస్లిం జె ఏసి అధ్యక్షులు అయాబ్ ఖాన్

నవతెలంగాణ -ఆత్మకూరు



ముస్లింల పట్ల బండి సంజయి వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు అమర చింత పట్టణ ముస్లిం జేఏసీ అధ్యక్షులు అయూబ్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనలో ముస్లిం మైనార్టీలకు బీసీలలో చేర్చవద్దని ఆరోపించడం తగదని పట్టణ ముస్లిం జేఏసీ అధ్యక్షులు అయుబ్ ఖాన్ ఖండించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో జస్టిస్ సచార్. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. జస్టిస్ సచార్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు ముస్లింలలో విద్య .ఆర్థిక. ఉద్యోగ. సామాజిక రాజకీయ రంగాలలో ముస్లింలు అందరికంటే ఇక పేదరికంలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ను ముస్లింలను బీసీ లో చేరిస్తే పార్లమెంట్లో బిల్లును అడ్డుకుంటామని బిజెపి ఎంపి బండి సంజయ్ అనడం విడ్డూరమని ఆయన తెలిపారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం జేఏసీ నాయకులు తౌఫిక్, నబి, పాషా, దస్తగీర్, నిసార్, తౌఫీక్. ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వలేకనే ఎమ్మెల్యే పై ఆరోపణలు





నవతెలంగాణ -ఆత్మకూరు

మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్వల్ప కాలంలోనే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చూసి కొందరు ఊరు లేకపోతున్నారని , అందుకు ఓర్వలేకనే కొందరు లేనిపోని ఆరోపణలు చేయడం తగదని మక్తల్ నియోజకవర్గం ఏవైసీ కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, ఆత్మకూరు మండల యువజన సంఘం అధ్యక్షులు సంగేపాగ వంశీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ. ఎమ్మెల్యేకు ప్రజలలో ఆధార ఆ రోజు రోజుకు పెరుగుతుందని, ఆయన చేసే మంచి పనులు చూసి ఓర్వ లేకపోవడం, ఒక బహుజన బిడ్డ కాబట్టి ఇబ్బందుల పాలు చేయాలని అనుకోవడం తగదని వారు పేర్కొన్నారు. రాజకీయంగా విమర్శ చేయొచ్చు కానీ, వ్యక్తిగత విషయాలు లేనిపోని సూచించడం తగదని వారు తెలిపారు. కులమతాలకు అతీతంగా పనులు చేయటం ఆయన నైజం అని పేర్కొన్నారు.ఎంత కుళ్ళు రాజకీయాలు చేసినా శ్రీహరి అన్నాను గౌరవాన్ని తగ్గించలేరని వారు పేర్కొన్నారు.

## సమస్యల వలయంలో
# బొల్లారం ఉన్నత పాఠశాల

- ప్రహరీ గోడ నోచుకోని పాఠశాల
- పాత భవనంలో నిర్వాహకుల వంటలు
- ప్రభుత్వ పాలకులు ప్రకటనలకే పరిమితం



నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సమస్యల తో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పాఠశాలలో 60 మంది విద్యార్థులు విద్యను అభ్యసిం చడం జరుగుతుంది ఏడు మంది ఉపాధ్యాయుల గాను ఐదు మంది ఉపాధ్యాయులు బయోసైన్స్ జిహెచ్ఎం, పీఈటి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థులు ఆటలాడడానికి పీఈటి లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది . పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం తో మందు బాబులకు అండగా మారింది. మద్యం తాగి కాలేజీ సీసాలు పాఠశాలలో వదిలేసి వెళ్లడం జరుగుతుంది. దీంతో వెళ్లకుండా పాఠశాలలోని తలుపులను పగల గొట్టడం, జాతీయ జెండా ఎగిరే వేసే దిమ్మెను ధ్వంసం చేయడం అనేక సంఘటనలు చోటు చోటు చేసుకున్నాయి. గతంలో వంట నిర్వహణ కోసం కిచెన్ షెడ్ నిర్మాణం చేసి వదిలేశారు. నాణ్యత లేకుండా చేప ట్టడంతో షెడ్డు పైన ఉన్న రేఖలు ఈదురు గాలులకు కొట్టక పోవడం జరిగిందన్నారు.దీంతో వంట చేసే నిర్వాహకులకు ఇబ్బందులు ఏర్పడడంతో పాఠశాలలో ఉన్న పాత భవనంలో నిర్వాహకులు వంట చేయడం జరుగుతుంది . పాఠశాలలో నెలకొన్న సమస్యలను అధికారులకు ప్రజా ప్రతినిధులకు విద్యార్థులు, గ్రామస్తులు తల్లిదండ్రులు అనేకసార్లు వినియోగించడం జరిగింది. సుమారు 15 సంవత్సరాల క్రితం క్రితం రెండు ఎకరాల సొంత భూమిని గ్రామానికి చెందిన నాగిరెడ్డి అనే వ్యక్తి ఉచితంగా ఇచ్చారని గుర్తుచేశారు. రెండు ఎకరాల చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడం వలన మందుబాబులకు ఆవాసంగా మారిందని గ్రామస్తులు తెలిపారు.అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ క్రీడల సందర్భంగా బహుమతులు వితరణ చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. పాఠశాలకు అభివృద్ధికి కృషి చేసిన ఆయనని అప్పట్లో ఆయనను పలువురు అభినందించారు. గ్రామానికి చెందిన పోలీసులు రాత్రి వేళలో అటువైపు నిఘ ఏర్పాటుచేసి మందు బాబులను పట్టుకొని శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఐదు లక్షల మంజూరు కావడం జరిగిందని, ప్రెసిడెంట్ కూడా రావడం జరిగిందని ఇంకా పనులు చేపట్టడం వల్ల పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రఘు పేర్కొన్నారు. పాఠశాలకు మొత్తంగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తే ఉపయోగముంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని ప్రభుత్వ పాలకులు ప్రకటనలకే పరిమితం అవుతున్నారని నాయకులు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుంటే విద్యార్థుల తో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.







**విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది గతంలో వంట నిర్వహణ కోసం కిచెన్ షెడ్ నిర్మాణం చేసి వదిలేశారు. నాణ్యత లేకుండా చేపట్టడంతో షెడ్డు పైన ఉన్న రేఖలు ఈదురు గాలులకు కొట్టకపోవడం జరిగింది. దీంతో వంట చేసే నిర్వాహకులకు ఇబ్బందులు ఏర్పడడంతో పాఠశాలలో ఉన్న పాత భవనంలో నిర్వాహకులు వంట చేయడం జరుగుతుంది . పాఠశాలలో నెలకొన్న సమస్యలను అధికారులకు ప్రజా ప్రతినిధులకు విద్యార్థులు, గ్రామస్తులు తల్లిదండ్రులు అనేకసార్లు వినియోగించడం జరిగింది. సుమారు 15 సంవత్సరాల క్రితం క్రితం రెండు ఎకరాల సొంత భూమిని గ్రామానికి చెందిన నాగిరెడ్డి అనే వ్యక్తి ఉచితంగా ఇవ్వడం జరిగింది రెండు ఎకరాల చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడం వలన మందుబాబులకు ఆవాసంగా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు**

### పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి.



వంటగది రేకులు లేకపోవడం వల్ల నిరుపయోగంగా ఉంది. ఖాళీగా ఉన్న పీఈటి బయోసైన్స్ పోస్టులను, నెలకొన్న సమస్యలను జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలి.

బాలగౌడ్, సీపీఐ(ఎం), గ్రామ కన్వీనర్ బొల్లారం

### పీఈటీ లేక క్రీడలు ఆడడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.



పాఠశాలకు పీఈటి ఉపాధ్యాయుడు పోస్టు ఖాళీగ ఉండడం వల్ల పాఠశాలలో విద్యార్థులు క్రీడలు ఆడడానికి ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. క్రీడలు ఆడడానికి ఉత్సాహం పెరుగుతుంది.

ప్రత్యూష, పది తరగతి విద్యార్థిని,

### పాఠశాలలో నెలకొన్న సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

పాఠశాలలో నెలకొన్న సమస్యలను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రహరీ గోడ నిర్మాణానికి ఐదు లక్షల మంజూరై ప్రో సిడెంట్ రావడం జరిగింది అన్నారు. ఇటీవల రాత్రి వేళలో మద్యం తాగి పాఠశాల తలుపులు పగలగొట్టడంపై, జండా దిమ్మెను ధ్వంసం చేయడంపై పోలీసులకు ఫిర్యాదు చేశాం.

రఘు, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు

## డబుల్ బెడ్రూం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్‌కు కాలనీవాసుల వినతి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సురేంద్రబాబు అధ్యక్షతన కాలనీవాసుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ వాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అప్పగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, మంచినీరు తదితర సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని . జిల్లా కలెక్టర్ డబుల్ బెడ్రూం కాలనీలో నిజమేనా లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని, అద్దెలకు ఇచ్చారని తెలిపారు. డబుల్ బెడ్రూంలు అమ్ముకున్నారని, అటువంటి వారిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని చెప్పడం బాధాకరమన్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలు వచ్చి నివాసం ఉంటారని, ఎటువంటి సౌకర్యాలు కల్పించని ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు తిరిగి ఎలా తీసుకుంటారని వారు ప్రశ్నించారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో 11వ బ్లాక్ వరకే మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయని, మిగతా బ్లాక్ లకు నీటి సరఫరా లేదని, ఉన్న మూడు బోర్లలో నీరు తగ్గిందని, దీంతో ప్రజలు గొడవలు పడుతున్నారని వారన్నారు. సిసి రోడ్లు మంజూరైన ఇప్పటివరకు పని ప్రారంభించలేదని, చాలా సమస్యలు ఈ కాలనీలో ఉన్నాయని వారు గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అప్పాయిపల్లి, పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించి ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, వినోద్, తిరుపతయ్య, పెద్ద ఖాజా, సిద్దయ్య, సుధాకర్ రెడ్డి, మోహన్, మైను, శ్రీనివాసులు, సలీం, వెంకటేష్, రాధా, ఆబిద్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై ఆరోపణలు తగదు

- కాంగ్రెస్ నాయకులు ఎండి రఫీ

నవతెలంగాణ-ఆత్మకూరు.



మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై ఇటీవల కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అది తగదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎక్కువ సమయం ప్రజల్లో ఉండటం, రాజకీయాల్లో సర్పంచ్ పదవి నుండి వివిధ పదవులు అనుభవిస్తూ నేడు ఎమ్మెల్యేగా ఏదేడంతో కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన తెలిపారు. తిడతా బలహీనవర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరిని విమర్శించడం తగదని ఆయన దుయ్యబెట్టారు.కల్మషం లేని మనిషిగా కులమాతాలకతీతంగా పనులు చేస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే చూసి ఊరు లేక కొందరు దూసుకు ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. కొందరి రాజకీయ భవిష్యత్తు కోసం ఒక పనిమంతుడైన శ్రీహరి అన్నను టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని ఫోటోలు చేసినా శ్రీహరి అన్నకు ఎదురులేదని ఆయన తెలిపారు.

## చికెన్ అమ్మకాలు నిలిపివేయాలి

- మున్సిపల్ కమిషనర్ శశిధర్

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో చికెన్ అమ్మకాలు నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ తెలిపారు. కోళ్ల కు వ్యాధులు రావడం వలన తినడం మంచిది కాదని,కావున ప్రజలు చికెన్ తినడం కొన్ని రోజులు తినడం మానే వేయాలని కోరారు.పట్టణంలో 12 కేంద్రాలు ఉన్నట్లు వాటి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల కోళ్లకు (హెచ్‌పిఏఐ) హైలీ ఫాతో జెనిక్ ఏవిఎన్ ఇన్ఫు ఏంజా అనే వైరస్‌తో కోళ్ళు చనిపోతున్నాయన్నారు. కావున ఉన్నత అధికారుల ఆదేశానుసారం చికెన్ అమ్మకాలు నిలిపివేయాలని ఆయన కోరారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు చికెన్ సెంటర్లు నిలుపుదల చేయాలని ఆయన తెలిపారు.

## జిల్లావాసికి జాతీయస్థాయి ఫెలోషిప్ ఎంపిక

నవతెలంగాణ- పాన్‌గల్



వనపర్తి జిల్లా పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాకు చెందిన గిరిజన విద్యార్థి ఇస్లావత్ వెంకటేష్ జాతీయ స్థాయి ఫెలోషిప్‌కు ఎంపిక య్యారు. జాతీయస్థాయి పరీక్ష అయిన టువంటి యూజీసీనెట్ డిసెంబర్ 2024 ఫలితాలు శనివారం విడుదల అవ్వగా ఆ ఫలితాల్లో లా సబ్జెక్టులో ఉత్తమ మార్కులు సాధించి జేఆర్ఎఫ్ కి ఎంపిక య్యాడు. ఉస్మా నియా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం పూర్తి చేసి న్యాయవాదిగా ఉంటూ చురుకుగా పనిచేయడం జరుగుతుంది. పేలో పిష్ ఎంపిక కావడం పట్ల తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్య నాయక్ గ్రామస్తులు జిల్లా వాసులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## వీరాంజనేయ ధ్వజస్తంభం,విగ్రహ పున: ప్రతిష్ట

నవతెలంగాణ వనపర్తి రూరల్



మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత బజార్ లో సీతారామ లక్ష్మణ సహిత వీరాంజనేయ స్వామి ధ్వజస్తంభం, విగ్రహ పున ప్రతిష్ట లో పాల్గొన్నారు రోడ్డుకు ఇరువైపులా ఆలయాలను, దర్గాలను మసీదులను, వారి వామనోభవాలకులకు అనుగుణంగా ఆలయాలను నిర్మించారు. ఇప్పుడు ఈ ఆలయాలు కొత్త సొభగులతో ఆధ్యాత్మిక చింతనతో విరాజిల్లుతున్నాయి. ఇది చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. అదేవిధంగా కన్యక పరమేశ్వరి ఆలయం అభివృద్ధి కోసం మాజీ మంత్రి విశేష కృషి చేశారని ఆలయాన్ని ముట్టుకోకుండా కేవలం ధ్వజస్తంభం దేవాలయానికి ఉత్తరభాగం నుండి తూర్పుకు మార్చి దేవాలయాన్ని కొత్త రూపుకు తీసుకొద్దామని మాజీ మంత్రి సంకల్పించారని, అందుకు నూతన వాసవి కన్యక పరమేశ్వరి ఆలయం కోసం విలువైన భూమిని కేటాయించి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందని కానీ దీనిని వక్రీకరించి ఆయనపై దృష్ప్రచారం చేసి కొంతమంది స్వార్థపరులు లబ్ది పొందిన విషయం ప్రజలకు తెలుసునని ఇది ప్రజలు అనుకుంటున్నారని నందిమల్ల అశోక్ అన్నారు.పాత బజార్ నందు రోడ్ల విస్తరణ జరిగి ఆలయాలు పునరుద్ధరణ జరిగి మసీదులు దర్గాలు నిర్మించబడినవని నల్లచెరువు ట్యాంకుబండు ఏర్పాటుతో నూతన నగర నిర్మాణం జరిగిందని ప్రజలు పండుగ వాతావరణంలో వీరాంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణ చేసుకుంటున్నారని వారు అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు మాజీ మంత్రిని సంప్రదించగా వెంటనే స్పందించి ఆయన కుటుంబ పరంగా మొట్టమొదట ఐదు లక్షల రూపాయల నుంచి ప్రోత్సహించారని నిర్మాణం కోసం పూర్తి సహకారం అందిస్తానని ఆయన మాట ఇచ్చారని ఆ మాట ప్రకారం ఎంఎల్సి నవీన్ రెడ్డి తో లక్ష రూపాయలు ఇతరత్రా వారితో సహాయాలు చేసి గుడి నిర్మాణములు విశిష్టమైన పాత్ర పోషించారని ఆలయ కమిటీ సభ్యులు వివరించారు. సీతారామ లక్ష్మణ సహిత వీరాంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ట లో మూడు రోజులపాటు మాజీ మంత్రి పాల్గొని భక్తుల కోలాహల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసులు, ఆర్.బి రవి సాగర్, చిత్తారి ప్రభాకర్, నీళ్ల స్వామి వాల్మీకి, బక్క శీను, నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుసర్ రమేష్ గౌడ్, అశోక్, తిరుమల్ పాల్గొన్నారు.

**విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రావుల**

వనపర్తి పట్టణం లోని పాత బజార్ మూడో వార్డు నందు సీత రామ లక్ష్మణ సహిత శ్రీ వీరాంజనేయ స్వామి ధ్వజస్తంభం, విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన హాజరై స్వామిని దరచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ ఆలయ పున నిర్మాణం అద్భుతంగా జరిగిందని ఎందుకు కృషిచేసిన ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.కమిటీ సభ్యులు ఆయనను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు అనంతరం నూతన బొడ్రాయి శిలకు పూజలు నిర్వహించారు ఆయన వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, బండారు కృష్ణ, డి డానియల్, సూర్యవంశం గిరి, సునీల్ వాల్మీకి, ఇమ్రాన్, ముని కుమార్, ఆలయ కమిటీ సభ్యులు గోనురు వెంకటయ్య, వసంత శ్రీనివాసులు, నీల స్వామి, బాలస్వామి తదితరులు ఉన్నారు.

## లేబర్ కోడ్ లతో కార్మికుల హక్కులకు విఘాతం

- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ

నవతెలంగాణ -వనపర్తి రూరల్



కేంద్రం 4 లేబర్ కోడ్ లో అమలుతో కార్మికుల హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఏఐటీ యూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాల యంలో కే శ్రీరాం అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధిం చుకున్న కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం 4 కోడ్ లుగా విభజించి ఏప్రిల్ ఒకటి నుంచి అమలుకు పూనుకున్నదని ఆయన అన్నారు. పారిశ్రామిక వేత్తలకు కార్మికుల శ్రమను దోచిపెట్టేందుకె కోడ్‌లను తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు ఈ కోడ్‌లను అమలు చేస్తే కార్మికులు సమ్మె చేసే హక్కు కోల్పో తారని ఆయన అన్నారు. ప్రస్తుతం కార్మికుల రోజుకు 8:00 పని చేస్తున్నారని 12 గంటలు పనిచేయ వలసి వస్తుందన్నారు. వందమంది సభ్యులు ఉంటేనే సంఘం ఏర్పాటు చేసుకోవలసి వస్తుందని ఉన్నారు.. కార్మికులందరూ ఏఐటియూసీ కింద సంఘటితమై పోరాడాలని అన్నారు. మార్చి 29 30 తేదీలలో ఏఐటయూసీ క్లాసులను వనపర్తిలో నిర్వహించాలని తెలిపారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ సంఘం జిల్లా మహాసభలను వనపర్తి లో జరపాలని ఆయన అన్నారు. ఏఐటీ యూసీకి జిల్లాలో చైతన్యవంతమైన బలమైన నాయకత్వం ఉందని ఆయన అన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను సమీకరించి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న సంఘాలలో అధికంగా కార్మికులను చేర్చి బలోపేతం చేయాలని, ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల పరిస్థితిని సమీక్షించారు.కార్యక్రమంలో ఏఐటియుసి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కె మోష, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి శ్రీహరి, ఉపాధ్యక్షుడు కే శ్రీ రామ్, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ,సహాయ కార్య దర్శులు శ్యాంసుందర్, లక్ష్మమ్మ గౌరవ అధ్యక్షులు భరత్, పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-వీపనగండ్ల

చిన్నంబాయి మండల పరిధిలో కొప్పునూరు గ్రామానికి చెందిన గోవుల సరోజ కురుమయ్య దంపతులు ఆహ్వానం మేరకు వారి కూతురు ప్రవల్లిక నరసింహల వివాహ వేడుకలకు చిన్నంబావి మండల మాజీ జడ్పిటిసి కే సి రెడ్డి వెంక ట్ర మమ్మ చిన్నారెడ్డి బీఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య, నాయకులు గిరి ప్రసాద్, స్వర్గం ఆటో, కుర్మయ్య ,చాకలి ఈశ్వర్, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగం బీచుపల్లి యాదవ్, నాయకులు తెలుగు రవితేజ,చాకలిఅశోక్, కుర్మయ్య,నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



## గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేస్తా..!

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘసంస్కర్త



నవతెలంగాణ -కల్వకుర్తి

గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని హరిహర టౌన్షిప్‌లో ఆదివారం జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని గిరిజన నాయకులతో కలిసి నృత్యం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవంగా సేవాలాల్ మహారాజుని కొలుస్తారని ఆయన గొప్ప సంఘసంస్కర్త అని గుర్తు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అత్యధిక గిరిజన తండాలో ఉన్నాయని గిరిజనుల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మారుమూల తాండాలకు రోడ్ల సౌకర్యం కల్పించడమే కాకుండా తండాలలో నివసించే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి ఏడాది సేవాలాల్ మహారాజ్ జయంతిని కల్వకుర్తిలో ఘనంగా జరుపుకుంటున్న గిరిజన నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, డాక్టర్ శివరాం, డాక్టర్ యశోద, గిరిజన సంఘం నాయకులు దేవీలాల్ చౌహన్, రమేష్ నాయక్, నిరంజన్ నాయక్, హనుమా నాయక్, రాము నాయక్, భీమ్లా నాయక్, కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తోపాటు పలువురు గిరిజన నాయకులు, గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మాజీ సర్పంచ్ రాములు అన్నారు. మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన పదిమంది రైతులకు మంజూరైన వ్యవసాయ పనిముట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు సంక్షేమ పథకాలను అందించి రైతులకు మేలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాయితీ పథకాలలో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, గ్రామ ఎస్సీసెల్ అధ్యక్షుడు మహేందర్, కుర్వసంగం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య, బాల్ జంగయ్య, సుల్తాన్, ఫిన్లోటక్స్ కంపెనీ శ్రీధర్ రెడ్డి, భాస్కర్, మహేష్, బాలస్వామి, రామకృష్ణ, రైతులు భగవంత్, గోపాల్ గౌడ్, సుజాతమ్మ పాల్గొన్నారు.

## గంగమ్మ దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట


- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో మత్స్యకారుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో ఎంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ధ్వజస్తంభం ప్రతిష్టకు హాజరైన మాజీ ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి సన్మానం చేశారు. ధ్వజస్తంభం ప్రతిష్టలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మాజీ ఎంపీపీ ఆశీర్వాదం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో తమటం పద్మ - శేషన్న గౌడ్ ఆహ్వానం మేరకు వివాహ వేడుకలో పాల్గొని శరత్ గౌడ్- శృతి అయినటువంటి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం ఎస్ఎం గార్డెన్ పంక్షన్‌లో మొలచింతలపల్లి గ్రామానికి చెందిన గోద శ్రీనివాస్ ఆహ్వానం మేరకు పాల్గొని రాజశేఖర్ హర్షిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## శుభ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన టీచర్ అంజి ఆహ్వానం మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో డీకేఆర్ ఫంక్షన్ హాల్ జరిగే కుమార్తె, అనుశ్రీ, కుమారుడు ఆదిష్ పుట్టు చీర, పుట్టు పంచ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రవికుమార్, బై రాముడు, నాగేంద్రం, సురేష్, సీనియర్ నాయకులు, యువకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## బస్సు డ్రైవర్‌పై చర్య తీసుకోవాలని కల్వకుర్తి ఆర్టీసీ డీఎంకు ఫిర్యాదు

నవతెలంగాణ-తాడూర్



కల్వకుర్తి డిపో బస్ నెంబర్ (ఏపీ 22 జెడ్ 0089) 3గంటల 25 నిమిషాలకు బస్సు పై విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని ప్యాసింజర్లు ఆదివారం డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్యాసింజర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నుంచి గగ్గలపల్లి మీదుగా వస్తున్న బస్సు గగ్గలపల్లి బస్ స్టాప్ దగ్గర బస్సు ఆపింది. కొంతమంది ప్రయాణం చేయడానికి బస్సు దగ్గరకు ఒకే కుటుంబానికి సంబంధించిన వారు బస్సు ఎక్కడానికి వచ్చారు. కొందరు బస్సు ఎక్కిన వెంటనే బస్సు డ్రైవర్ స్టార్ట్ చేసి పోతుండగా అందులో ఉన్న ప్యాసింజర్ అందరు ఎక్కలేదు వృద్ధులు ఉన్నారు. ఆపమని బస్సు డ్రైవర్‌కు బస్సులో ఉన్న ప్యాసింజర్ చెప్పారు. బస్సు డ్రైవర్ బాధ్యత రహితంగా ప్రవర్తించాడు. అలాగే తాడూరు దగ్గర బస్సు ఆపి ఆ బస్సు ఆపమన్న ప్యాసింజర్ పైకి బస్సు దిగి కొట్టడానికి వచ్చాడు. బస్సు మీదికి తీసుకువస్తూ నీ అయ్యా జాగిరా అంటూ బూతులు తిట్టాడు. అతనిపై చర్య తీసుకోవాలని డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. ఇంకోసారి ఇలాంటివి పునరావతం కాకుండా చూడాలని వారు కోరారు.

# సమ్మె బాటలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు..!

- సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- ఛలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని ఉక్కు పాదంతో అణిచివేసిన ప్రభుత్వం
- ప్రభుత్వం తీరుపై ఆగ్రహంతో ఉన్న ఆర్టిజన్ కార్మికులు, యూనియన్ నాయకులు
- మరోసారి సమ్మెకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న కార్మికులు



నవతెలంగాణ- కల్వకుర్తి

విద్యుత్ శాఖలో మరోసారి సమ్మె సైరన్ మోగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆర్టిజన్ కార్మికులకు నిరాశే మిగలడంతో ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. విద్యుత్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో ఇటీవల ఛలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ వాతావరణం సృష్టించి విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని ఉక్కుపదంతో అణిచి వేసింది. శాంతియుతంగా నిరసన తెలిపి సీఎండీకి వినతిపత్రం ఇచ్చేందుకు అనుమతి ఇచ్చిన అధికారులు చివరకు ఎక్కడికక్కడ అరెస్టులు చేయడంతో కన్వర్షన్ చేసిన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్తు సంస్థలలో పనిచేస్తున్న దాదాపు 23,667 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను 2017లో పర్మినెంట్ చేస్తున్నట్లు ప్రకటించి చేతులు దులుపుకుంది. వారికి ఏపీఎస్ఈబీ రూల్స్ ఇవ్వకుండా స్టాండింగ్ ఆర్డర్స్ పేరుతో సపరేట్ రూల్స్ ఇవ్వడంతో సంస్థలో పనిచేస్తున్న దాదాపు 20వేల మంది ఆర్టిజన్ కార్మికులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి వస్తే ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటి పోయినప్పటికీ ఇప్పటివరకు ఆర్టిజన్ కార్మికుల సమస్య పరిష్కరించకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులతో పాటు ప్రభుత్వంపై కన్వర్షన్ జేఏసీ నాయకులు ఒత్తిడి పెంచారు. టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యాలయం ఎదుట ఇటీవల ధర్నా నిర్వహించగా దాదాపు 15వేల మంది ఆర్టిజన్ కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు. ఈనెల 20న విద్యుత్ సౌదా ఎదుట చేపట్టే ధర్నాకు దాదాపు 20వేల మంది ఆర్టిజన్ కార్మికులు హాజరవుతున్నారని ఇంటలిజెన్స్ అధికారుల ద్వారా తెలుసుకున్న ప్రభుత్వం విద్యుత్ సౌదా వద్దా పోలీసులను పెద్ద ఎత్తున మోహరించి ఎక్కడికక్కడ అరెస్టు చేసి ఛలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని భగ్నం చేయడంతో ఆర్టిజన్ కార్మికులతో పాటు యూనియన్ నాయకులు రగిలిపోతున్నారు.

**చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న ఆర్టిజన్ కార్మికులు..**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 2,500 మంది ఆర్టిజన్ కార్మికులు వివిధ క్యాడర్‌లో పనిచేస్తున్నారు. విద్యుత్ సంస్థ మనుగడలో వారిదే కీలక పాత్ర విద్యుత్ సబ్ స్టేషన్‌లతో పాటు, ఫీల్డ్ వర్క్ చేస్తున్నది ఆర్టిజన్ కార్మికులే.. ఎక్కడైనా విద్యుత్ వైర్ తెగిపోతే వెంటనే ఆ పనులు చేసేది ఆర్టిజన్ కార్మికులేనని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. కీలకమైన స్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు మాత్రం సంస్థలు ఎలాంటి న్యాయం జరగడం లేదని వాపోతున్నారు. స్టాండింగ్ ఆర్డర్ వల్ల రిటైర్డ్ అవుతున్న ఆర్టిజన్ కార్మికులకు ఎలాంటి బెనిఫిట్స్ రావడంలేదని, సెలవులు సైతం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆర్టిజన్ కార్మికులు తెలిపారు.

### కన్వర్షన్ చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం..



విద్యుత్ సంస్థలలో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను సంస్థల్లో కన్వర్షన్ చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుందని చెప్పారు. గత సీఎం కేసీఆర్ ఆర్టిజన్ కార్మికులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే వైఖరితో ముందుకు సాగుతుందని ఆయన మండిపడ్డారు. విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క తో పాటు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఆర్టిజన్ కార్మికుల సమస్య పరిష్కరించాలి. లేనిపక్షంలో సమ్మె తప్పదు..

# ధ్వజస్తంభ పునః ప్రతిష

- కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు, జూపల్లి అరుణ్ కుమార్, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రత్యేక పూజలు





నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు ఆదివారం ఆర్యవైశ్య సంఘం, వైశ్య సంఘం ఆధ్వర్యంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ట నిర్వహించారు. టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ కుమార్, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొని ధ్వజ స్థంభ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు వీరిని శాలువా కప్పి సన్మానించారు. వీటితో పాటు పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు తగిలి కృష్ణ, పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ దండు నర్సింహా, ముష్టిపల్లి మాజీ సర్పంచ్ బత్తుల కురుమయ్య, మాజీ ఎంపీటీసీ ఖాజా, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యుడు మెమొంటోల్ల అందజేసి శాలువలతో సన్మానించారు. కమిటీ సభ్యులు పోల చంద్రమౌళి, ప్రవీణ్ కుమార్, బాలస్వామి, శంకరయ్య, సోమిశెట్టి రాజశేఖర్, సోమిశెట్టి సాయి ప్రకాష్, జనపల్లి సాయి ప్రకాష్, జనంపల్లి శ్రీనివాసులు, సాయిరాజ్, వజ్ర లింగం తదితరలు ఉన్నారు.

### ధ్వజస్తంభం ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు



మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం ఆర్య వైశ్య సంఘం, వైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సింగారం వెంకటయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి.నాగరాజు, సోమిశెట్టి రాజశేఖర్, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, కర్నాకర్ రెడ్డి, వినాయక రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## శివపార్వతుల కళ్యాణం విజయవంతం చేయండి

నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని మైలారం గ్రామంలోని శివాలయంలో ఈనెల 27న నిర్వహించే శివపార్వతుల కళ్యాణాన్ని విజయవంతం చేయాలని తాజా మాజీ సర్పంచ్ మషన్న ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలారం గ్రామంలో నిర్వహించే శివపార్వతుల కళ్యాణం సందర్భంగా ఈనెల 27న మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మాజీ వార్డు సభ్యుడు మృతి

- బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ - తెలకపల్లి

మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మాజీ వార్డు సభ్యులు గద్వాల బాలస్వామి ఆదివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి గ్రామానికి చేరుకుని గద్వాల బాలస్వామి మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా గద్వాల బాలస్వామి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాసిరకం మటన్ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు

- వెటర్నరీ డాక్టర్ నాగరాజు తనిఖీలో బయటపడ్డ వ్యాపారుల మోసం
- అధికారులు ముద్ర వేసిన మటన్ మాత్రమే కొనుగోలు చేయాలని సూచన



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణంలో మటన్ వ్యాపారుల ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. విచ్చలవిడిగా నాసిరకం మటన్ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొంతమంది వ్యాపారులు అయితే ఏకంగా చనిపోయిన గొర్రెలు, మేకల మటన్ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలున్నాయి. పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో ఉన్న పలు మటన్ షాపులను వెటర్నరీ డాక్టర్ నాగరాజు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రమేష్, నిరంజన్ అనే మటన్ వ్యాపారులు మేక మాంసానికి గొర్రె పొట్టేలు కు సంబంధించిన పలు అవయవాలను పెట్టి ప్రజలకు పొట్టేలు పేరుతో మాంసం విక్రయించడాన్ని గుర్తించారు. వ్యాపారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు నిర్ధారించి ముద్ర వేసిన తర్వాతనే మటన్ విక్రయాలు కొనసాగించాలని, పిచ్చలవిడిగా ఇష్టం వచ్చినట్లు మటన్ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మటన్‌పై ప్రభుత్వ అధికారులు వేసిన ముద్రను గుర్తించి మటన్ కొనుగోలు చేయాలని ప్రజలకు సూచించారు. నాసిరకమైన మటన్ తిని అనారోగ్యాల బారిన పడరాదని ఆయన కోరారు. ప్రభుత్వం కేటాయించిన కబేలాలలో మాత్రమే కోసిన మేక, గొర్రెల మాంసాన్ని విక్రయించాలని వ్యాపారులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా మటన్ విగ్రహాలు చేసిన సదరు వ్యక్తులకు నోటీసులు జారీ చేసినట్లు వెటర్నరీ డాక్టర్ రమేష్ తెలిపారు. మాంసం దుకాణాలలో పరిశుభ్రత పాటించాలని, మాంసం వ్యర్థాలను పట్టణానికి దూరంగా వేయాలని సూచించారు. ప్రతి మటన్ వ్యాపారి ప్రభుత్వ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇకపై మటన్ దుకాణాలను తరచుగా తనిఖీ చేస్తామని ఎవరైనా వ్యాపారి మోసాలకు పాల్పడితే అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం కాకుండా లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

## వహిదా నూర్ మజీద్, ఉర్దూ, అరబిక విద్య,మదర్సాను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని 2వ వార్డ్ లో నూతన వహిదా నూర్ మజీద్ ఉర్దూ, అరబిక విద్య, మద ర్సాను, ప్రార్థన బిల్డింగ్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేకి వార్డ్ మైనార్టీ మత పెద్దలు, సోదరులు, శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘువర్ధన్ రెడ్డి , చంద్రశేఖర్ మహబూబ్, నవీన్ రెడ్డి, మైనార్టీ మత పెద్దలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

- మండల విద్యాధకారి రవీంద్రబాబు



నవతెలంగాణ - ధరూరు

మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల విద్యాధకారి రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం జోగులాబ గద్వాల జిల్లాలోని ధరూరు మండ లంలోని ఉప్పేరు గ్రామంలో ని ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను మండల విద్యాధకారి రవీంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరు కులను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం పెట్టాలని హాస్టల్ వార్డెన్‌కు సూచించారు.పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర పడు తుందని, అందరూ బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. హాస్టల్లోని టాయిలెట్స్‌ను, కిచెన్ రూమ్‌ను, విద్యార్థుల రూంలను పరిశీలి ంచారు. విద్యార్థులకు పెట్టే భోజనాన్ని పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సుధీర్ గౌడ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులకు భంగం కల్గించొద్దు

- గాజుల కృష్ణారెడ్డి



నవతెలంగాణ - ధరూర్

బాలల హక్కులకు భంగం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని గాజుల కృష్ణ రెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల కేటీదొడ్డి మండల బాలల హక్కుల పరిరక్షణ మండల లెవల్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలల హక్కులు భంగం కలగకుండా 0-18 సంవత్సరాల పిల్లల బాల్య వివాహాలను అడ్డుకుని పిల్లలకు బంగారు భవిష్యత్ ఇవ్వ డమే మన కమిటీ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. రాబోయే రోజుల్లో కలిసి కట్టుగా ఇంకా గొప్పగా పిల్లల భవిష్యత్‌ను తీర్చి దిద్దాలన్నారు. పేదలకు విద్య అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రభుత్వాలు ఎప్పుడూ ముందుంటాయని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు రంగుల గోడలు, అద్దాల మేడలు అభివృద్ధి తీసుకు రావు అని, పేద లకు సంక్షేమం, విద్య అందినప్పుడే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రంగుల గోడలు, అద్దాల మేడలు ప్రభుత్వం నిర్మించగలదని, విద్యలో రాణించాలంటే వాటిని సరైన విధంగా ఉపయో గించుకున్నప్పుడే వాటి ఫలితాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 23 గ్రామాల నుంచి వచ్చిన కన్వీనర్ కో కన్వీనర్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు

- ధరూర్ మండల విద్యా అధికారి రవీంద్రబాబు



నవతెలంగాణ - ధరూర్

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంత గానో దోహదపడతాయని ధరూర్ మండల విద్యా అధికారి రవీంద్ర బాబు పేర్కొన్నారు. విద్యార్థుల మేధస్సును గుర్తించేందుకు ధరూర్ మండలం క పరిధిలో ప్రతిభ ఉత్సవాలు నిర్వహించిన క్విజ్ పోటీలలో జాంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రాఘవేంద్ర, మంజుల శిరీష, కార్తీక్ రెండవ బహుమతి, ప్రతిభా ఉత్సవాలలో స్కిట్ పోటీలో కార్తీక్, రాఘవేంద్ర, మంజుల, శిరీష రెండవ బహుమతి, స్టోరీ రీడింగ్ రైటింగ్‌లో రెండవ బహుమతి సాధించిన స్టుడెంట్ రాఘవేంద్ర ఎంఈఓ రవీంద్ర బాబు,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం విజయ శివ,జాంపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పరుమాల రేవతి, సీపీఎస్ పాఠశాల హెడ్మాస్టర్ యోగిందర్ లతో కలిసి బహు మతులు అందజేసినారు... ఈ సందర్భంగా వారు గామాట్లాడుతూ క్విజ్ పో టీల ద్వారా విద్యార్థులకు సమయ పాలనపై సరైన స్పష్టత వస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు..

## జాతరలో పశుబల ప్రదర్శన



నవ తెలంగాణ - అయిజ రూరల్

మండల కేంద్రంలోని తిక్క వీరేశ్వర స్వామి జాతర సందర్భంగా పశు బల ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఫర్టిలైజర్ దుకాణాల అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పశువుల ప్రదర్శన పోటీలను ప్రారంభించారు. జోగులాంబ గద్వాల జిల్లా.. అయిజ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సేద్యపు టెద్దుల విభాగం పశుబల ప్రదర్శన పోటీలను నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవన్న, ఆలయ కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీజీ సెట్-2025 పరీక్షా కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలో టీజీసెట్-2025 గురుకుల ప్రవేశ పరీక్షల సందర్భంగా ఎర్రవల్లి లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలురు) , ఇటిక్యాల లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (సీఓఈ బాలురు) పరీక్షా కేంద్రాలను ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా నిర్వహణ తీరును సమీక్షిస్తూ,కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, మార్గదర్శకాలను అనుసరించి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామాం జనేయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌ను సవరించే వరకు పోరాడుదాం

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సంపద సృష్టికర్తలైన కార్మికులకు బడ్జెట్లో ప్రాధాన్యం ఏదీ అని , బడ్జెట్‌ను సవరించే వరకు పోరాడుదామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు పిలుపు నిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమ్యూనిటీ హాల్లో సీఐటీయూ, తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్‌పై ఏర్పాటు చేసిన జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రత్యక్ష పన్నులు పెంచి పరోక్ష పన్నులు తగ్గించి కార్మికులను న్యాయం చేయ కుండా, పెట్టుబడి దారుల సంపదపై పన్నును తగ్గించడమేమిటని ప్రశ్నించారు. సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గం 58 కోట్ల మంది ఉన్నారని, రూ.50 లక్షల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్‌లో కేవలం రూ.3600 కోట్లు మాత్రమే కార్మిక శాఖకు కేటాయించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. కార్మిక వర్గానికి వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించడం వల్ల దేశం అన్ని రంగాలలో అగ్రగామీగా ముందుకెళ్తుందని, కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం గురించి కాకుండా అంబానీలు , ఆదానీలపై ఆధారపడి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని విమర్శించారు. స్థూల జాతీయోత్పత్తిలో అత్యధిక వాటా అసంఘటితరంగ కార్మికుల నుంచి వస్తున్నదని , వారి రక్షణ కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. శ్రామిక పేదల కొనుగోలు శక్తిని కుదించడంతో సాధారణంగా కొనుగోలు చేసే సరుకులకు డిమాండ్ తగ్గుతుందన్న ఇంకిత జ్ఞానం ఈ ప్రభుత్వానికి లేక పోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికే ఎనిమిది గంటల పని దినం స్థానంలో 12 గంటల పని దినాన్ని పెంచారని, పని గంటల సమయాన్ని పెంచుతున్నారు తప్పా కార్మికుల ఆదాయాలు మాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ , కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధిని కల్పించే చర్యలు బడ్జెట్‌లో ఏమాత్రం లేవని విమర్శించారు. గత బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.86 వేల కోట్ల కేటాయించగా ప్రస్తుత బడ్జెట్లో రూ.3000 కోట్లు తగ్గించారని అన్నారు. ఉపాధి హామీ అంటే బీజేపీ దృష్టిలో ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేటర్లకు ఉపాధి కల్పించడమేనా అని ప్రశ్నించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై న్యాయ స్థానాలు వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. బడా పెట్టు బడిదారులు , కార్పొరేట్ శక్తులకు గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం రూ.13 లక్షల కోట్లను మాఫీ ఎందుకు చేశారని ప్రశ్నించారు. పెట్టుబడిదారులకు ఇచ్చే రాయితీలు పేదలకు ఇస్తే దేశానికి భారం ఎలా అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్‌ను కార్మిక వర్గం అర్థం చేసుకొని కేంద్రం బడ్జెట్‌ను సవరించే వరకు నిర్వహించే పోరాటాలలో కార్మిక వర్గం భాగస్వాములై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జీ.రాజు , అంగన్‌వాడీల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏమేలమ్మ, వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి , గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ , మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సంజీవ, రాజు, రైతు సంఘం నాయకులు మంచాల నరసింహ , హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్ , కార్మికులువిష్ణు,రఘు ,తిరుపతి, నరేష్ , రామకృష్ణ పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే, నాయకులు



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో గద్వాల శాసనసభ్యుల బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షం తలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ వైఎస్ లు సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ గౌడు , రఘువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్, మోహన్ గౌడ్ , రాజాప్ప గౌడ్, రాముడు , నవీన్ రెడ్డి, హరిప్రసాద్ గౌడ్, ప్రవీణ్ , రంగస్వామి , కర్రెప్ప, వీరేష్ నాయక్, సురేష్ నాయక్ , నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**వివాహ వేడుకల్లో.. గొంగళ్ల రంజిత్ కుమార్**

గద్వాల నియోజకవర్గంలోనే ధరూరు, మార్లబీడు, గ్రామాలలో పలు వివాహ శుభకార్యాలకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు రంగస్వామి, బలరాం నాయుడు, బి.విష్ణు, నెట్టెంపాడు గోవిందు,మునెప్ప, గోపాల్, గొర్ల తిమ్మప్ప, రాము, ఆంజనేయులు,భూపతి నాయుడు, కార్తీక్, సర్వేశ్, నాగేష్, రామాంజి,తదితరులు పాల్గొన్నారు.

**వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే తనయుడు**

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని వివిధ గ్రామాలలోలి జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్ రెడ్డి, ఉమ్మడిజిల్లా డైరెక్టర్ ఎం.ఏ సుభాన్, సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , మాజీ సర్పంచ్లు యాకూబ్, జయరాములు, సీనియర్ నాయకులు పెద్దపల్లి అజయ్, వెంకటన్న, లక్ష్మన్న, తిమ్మరాజు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**తాటికుంటలో..**

మల్దకల్ మండలంలోని తాటికుంట గ్రామంలో బోయ జింకుల రామప్ప కుమారుడు బీ. పరుశరాముడు, శిరీష వివాహ వేడుకల్లో గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ బాసు హనుమంతు నాయుడు హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు శేఖర్ నా యుడు, మాజీ ఉప సర్పంచ్ వీరేష్ గౌడ్, శ్రీరా ములు, ముని, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఎల్ఓసీ అందజేత..



నవతెలంగాణ - ఊట్కూర్

అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో ఎల్ ఓ సీ అందించడం జరుగుతుందని మక్తల్ నియో జకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండల పరిధిలోని తి ప్ర స్ పల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య గత కొంత కాలంగా అనారోగ్య కారణాలతో హైదరా బాద్ లోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స పోతు న్నాడు. హాస్పటల్‌లో బ్రెయిన్ ఆపరేషన్ నిమిత్తం మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి రూ. 5లక్షల ఎల్ఓసీని ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబ్లాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ , కాం గ్రెస్ యువ నాయకులు వెంకటేష్‌గౌడ్, నరసి ంహ, సుదర్శన్, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పేట - మక్తల్ - కొడంగల్ ఎత్తిపోతలకు సహకరించాలి



**మక్తల్ :** నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు, తాగునీరు అందించేందుకు చేపడుతున్న నారాయణ పేట - మక్తల్ - కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు అందరూ సహకరించాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు. ఈ ఎత్తిపోతల పనులు చేపట్టుటకూ అధికా రులు భూ సర్వే చేస్తుంటే రైతులు అడ్డు కోవడంతో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఇబ్బందులు వస్తాయని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, మేదావులు, అఖిల పక్ష నాయకులు రైతులకు నచ్చచెప్పి సర్వే పనులు పూర్తి చేయించాలని కోరారు. ఈ ఎత్తిపోతల పనులు పూర్తయితే జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు రావడం వల్ల వలసలు ఆగు తాయని, జిల్లా రైతులు బాగుపడతాయన్నారు. ఈ అవకాశం సద్వినియోగించుకొని రైతులకు సాగునీరు అందించుటకు ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా కృషి చేయాలని కోరారు. భూమి కోల్పోయిన రైతులకు భూ సేకరణ చట్టం - 2013 ప్రకారం నష్ట పరిహారం అందిస్తామని భరోసా కల్పించి వెంటనే ఈ ఎత్తిపోతల పనులు పూర్తి కావడానికి ప్రయత్నిం చాలని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల పరీక్ష



నవ తెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని కేజీబీవీపీ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 262 మంది గాను 258 మంది హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గుంటి గోపిలత తెలిపారు.

## గాడ్గే బాబాకు ఘన నివాళి



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని సోంపురంలో స్వచ్ఛభారత్ సృష్టికర్త సంత్ గాడ్గే బాబా జయంతిని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కీర్తనలతో మనసుల్ని, మరోవైపు చీపురుతో వీధులను శుభ్రం చేసిన మహా బహుజన యోధుడు సంతు గాడ్గే బాబా అని అన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు దేశంలో ధర్మశాల నిర్మించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి అప్పగించడం జరిగిందన్నారు. జీవితాంతం మూఢనమ్మకాలపై ప్రజలని చైతన్యవంతం చేసిన మహాయోధుడు గాడ్గే బాబా అని ఆయన సేవలను కొనియాడారు. పాఠశాలల చుట్టూ తిరిగితే జ్ఞానం వస్తుందని, ప్రజలను విద్య వైపు నడిపించిన గొప్ప యోధుడు గాడ్గే బాబా అని అన్నారు. అదేవిధంగా దేవుడి పేరుతో జరిగే కర్మకాండలు, మోసాలను వ్యతిరేకించన ఆధ్యాత్మికవేత్త అన్నారు. దేశంలోని బడుగు, బలహీన వర్గాల పిల్లల చదువు గురించి ఆరాటపడిన విద్యావేత్త సంత్ గాడ్గే బాబా అని అన్నారు. నిస్సహాయత నుంచి బయటపడాలంటే చదువు ఒక్కటే మార్గమని చెప్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లోని విముక్తి కలుగుతుందని ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. బహుజన్ సమాజ్ పార్టీతోనే సంత్ గాడ్గే బాబా ఆశయాలను నెరవేరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్,, చిన్న ,లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి ఎంతోమేలు.. తాటిముంజలు



నవతెలంగాణ - గట్టు

తాటిముంజలు సౌత్ ఏసియా, సౌత్ ఈస్ట్ ఏషియాలకు చెందింది. వీటిని ఇంగ్లీష్ లో బస్ ఆపిల్స్ అని పిలుస్తారు. వేసవి కాలంలో మాత్రమే దొరికే ఈ ముంజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో విటమిన్ - ఏ.బీ.సీ, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం, కాల్షియం. విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. శరీరంలోని ఉష్ణోగ్రత తగ్గి జీర్ణక్రియ పెరుగుతుంది. గ్యాస్, ఎసిడిటి, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి రిలీఫ్ ఇస్తుంది. ఈ తాటి ముంజల్లో కొవ్వు పదార్థాలు తక్కువ. అందుకే చిన్నపిల్లలకు, హార్ట్, షుగర్ పేషెంట్స్ కు మేలు చేస్తాయి. వీటిల్లో నీటి శాతం ఎక్కువ ఉండటం వల్ల వేసవిలో వడదెబ్బ తగలకుండా చేస్తాయి. ఇవి బాడీ టెంపరేచర్ను తగ్గించి, శరీరాన్ని చల్లబరుస్తాయి. డీహైడ్రేషన బారిన పడకుండా చేస్తాయి. శరీర బరువు తగ్గించడంలో సాయపడతాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గి, మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది.వీటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. అందువల్ల రక్త పోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. లివర్ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఆడవాళ్లలో బ్రెస్ట్ క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను అడ్డుకోవడానికి ఉపయోగపడతాయి. ట్యూమర్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను డెవలప్ చేసే పెట్రో కెమికల్స్, ఆంథో సయానిన్స్ వంటి వాటిని తొలగిస్తాయి. గ్లూకోజ్ స్థాయిని పెంచి శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూటివ్ లను బ్యాలెన్స్ చేయడంలో ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి. వేసవిలో ఎండ కారణంగా వచ్చే వికారం, వాంతులు, చికెన్ పాక్స్ను నివారిస్తుంది.

## ఘనంగా కళాశాల వార్షికోత్సవ వేడుకలు..

నవతెలంగాణ కొల్లాపూర్‌రూరల్

కొల్లాపూర్ పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఘనంగా కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్షలకు ఏకాగ్రత తో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు, ప్రభుత్వ కళాశాలలో అన్నిరకాల వసతులు అందుబాటులో ఉన్నాయని ఇంటర్మీడియట్ బోర్డ్ అన్ని రకాల చర్యలతో విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించాయి, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దశరథ రాము, కురుమూర్తి, వినయ్ కుమార్, రాగమయి, మయూరి, స్వర్ణ లత, కృప, మాధవి తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఉమ్మడి మహబూబ్‌నగర్
సోమవారం | ఫిబ్రవరి 24, 2025 | www.navatelangana.com


## అపూర్వ కలయిక



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల, మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల 2003-04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఉప్పునుంతల లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వీరంతా ఒక్కచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. తమతోపాటు చదువుకొని అకాల మరణం చెందిన స్నేహితుడు రవికుమార్ కు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం నాటి గురువులు దామోదర్ రెడ్డి,మైనోద్దీన్,గోపాల్ రెడ్డి,జీవన్ కుమార్లను సన్మానించారు. పూర్వవిద్యార్థులు దుడ్డు శ్రీను,బాలకృష్ణ, వెంకటరమణ, శేఖర్,ప్రవీణ్ రెడ్డి,నిరంజన్, నగేష్,రాజేష్,కృష్ణ,జంగయ్య గౌడ్,రమేష్,చంద్ పాషా,స్వాతి, రమాదేవి, నిర్మల,నాగమణి,స్వప్న రజిత లతో పాటు మరో 40 మంది పాల్గొన్నారు.

# వేసవి తాపానికి... చలువ పుచ్చకాయలు

- పట్టణాల్లో జ్యూస్ సెంటర్లు, చెరుకు రసాలకు డిమాండ్
- వేసవికి ముందే పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**వేసవికి పక్షం రోజుల ముందే ఎండులు మండుతున్నాయి. సూర్యుడి తాపానికి ప్రజలు అల్లాడుతున్నారు. ఇండ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. వచ్చిన వారేమో గొంతు తడారిపోయి చలువ నీటికోసం తహతహలాడుతున్నారు. దీంతో పట్టణ, అర్బన్, రూరల్ ప్రాంతాల్లో రైతులు, వ్యాపారులు నెలకొల్పిన పుచ్చకాయల కేంద్రాలను, జ్యూస్ సెంటర్లను సందర్శిస్తున్నారు.**

నవ తెలంగాణ వనపర్తి

ప్రతి సంవత్సరం మార్చి నెలలో రావాల్సిన వేసవికాలం ఒక నెల ముందుగానే ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో పట్టణ ప్రాంత్రాల్లో పుచకాయల వ్యాపారస్తులు, చెరుకు రసం కేంద్రాలలో ప్రజలు దాహార్తిని తీర్చుకుంటున్నారు. ఎండలు ముదరడంతో ఎక్కడ చూసినా తాగునీరు, జ్యూస్ సెంటర్లు, పుచ్చకాయల కొనుగోలు పట్ల ఆసక్తి చూపుతున్నారు.

**చెరుకు రసంతో ఇన్ఫెక్షన్లు దూరం..**

చెరుకు రసం తాగడం వల్ల మనిషి శరీరానికి ఎన్నో లాభాలతో పాటు కొన్ని ఇన్ఫెక్షన్లు దూరం చేస్తాయని వైద్యులు సూచిస్తున్నారు. జీర్ణశక్తి బాగా మెరుగుపడుతుంది. శరీరానికి తగినంత గ్లూకోజ్‌ను అందజేస్తుంది. కడుపులోని ఎసిడిటిని తగ్గిస్తుంది. ప్రోటీన్ స్థాయిలను పెంచుతుంది. అలాగే కాల్షియం ఎక్కువగా ఉండటం వల్ల పళ్ళు, ఎముకలు శక్తివంతంగా ఉంటాయి. చర్మంపై ముడతలు ఏర్పడకుండా చూస్తుంది. క్యాన్సర్ కణాలు విస్తరించకుండా రక్షణ కల్పిస్తుంది. మూత్ర పిండాల్లోని రాళ్ళు, ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తుంది. కాలేయ వ్యాధుల నుంచి కాపాడుతుంది. మనిషి లివర్ చక్కగా పని చేస్తుంది. గొంతులో వచ్చే ఇన్‌ఫెక్షన్లు చెరుకు రసం తాగితే తగ్గిపోతాయి. చెరుకు రసం కామెర్ల వ్యాధినీ తగ్గిస్తుంది. చెరుకురసంలో ఉండే ఫ్లాస్మా నైయిట్స్ ప్రోస్టేంట్, రొమ్ము క్యాన్సర్లను నివారిస్తుంది.





**ఈ యేడాది పెరుగిన ధరలు**

పుచ్చకాయలు, చెరుకురసం, జ్యూస్‌ల ధరలను వ్యాపారులు 25 శాతం పెంచేశారు. గతేడాది కిలో పుచ్చకాయ 15 నుంచి 20 రూపాయలుంటే ఈ ఏడాది కిలో రూ.25కి విక్రయిస్తున్నారు. ఒక గ్లాసు చెరుకు రసం గతేడాది రూ.20లు ఉంటే ఈ యేడాది గ్లాసు చెరుకు రసం రూ.25 లకు విక్రయిస్తున్నారు. ఇక జ్యూస్ రకాలను బట్టి రూ.40 నుంచి మొదలుకొని 150 రూపాయల వరకు విక్రయిస్తున్నారు.

### పుచ్చకాయలతో ప్రయోజనాలెన్నో...!

పుచ్చకాయలు తినడం వల్ల ఆరోగ్యకరమైన లాభాలు ఎన్నో ఉన్నాయి. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. డీహైడ్రేషన్‌కు లోనయ్యే వారు పుచ్చకాయలను తింటే యూంటీ ఆక్సిడెంట్‌తో పాటు అనేక రకాల పోషకాలు పొందుతారు. గుండెకు సంబంధించిన రోగాలు, జీర్ణక్రియ, మలబద్ధకం, క్యాన్సర్, గ్యాస్టిక్ వంటి అనేక రోగాలకు ఈ పుచ్చకాయలు ఎంతో దోహదపడతాయి. వీటితోపాటు ఫైబర్, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం విటమిన్-ఏ, సి ఉన్నాయి. అంతేగాకా ఆకలిని అరికట్టే శక్తిని అందిస్తుంది. తీవ్రమైన దాహర్తితో కిడ్నీ రోగాలకు గురికాకుండా ప్రజలు వేసవిలో దాహం తీర్చుకోవడానికి చల్లదనం కోసం పుచ్చకాయలు, వివిధ రకాల పండ్లతో తయ్యారయ్యే జ్యూస్‌ను సేవించాలని నిపుణులు సూచిస్తున్నారు.




# తీరనున్న అంగన్వాడీ కష్టాలు

- ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ఆత్మకూరు, అమరచింత మండల పరిధిలో 25 ఖాళీలు




**రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు ఆయా పోస్టులకు గ్రీన్ సిగ్నల్ తెలిపింది. దీనితో ఆత్మకూరు ప్రాజెక్టులోని ఆత్మకూరు, అమర చింత మండల పరిధిలో దాదాపు 25 పోస్టులకు ఖాళీలు భర్తీ కానున్నాయి. ఆత్మకూరు మండలంలో టీచర్లు3, ఆయాలు 10 ,మొత్తం 13 ఖాళీ లు కలవు, అమరచింత మండల పరిధిలో ఆయాలు 9, టీచర్లు 3 ఖాళీలు ఉన్నాయి.**

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలో.. టీచర్ పోస్టులు,3, ఆయాలు 10, మేడపల్లి గ్రామంలో టీచరు ,ఆయా రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖానాపురం 1 ఆయా పోస్టు, తిప్పడంపల్లి లో 2 కేంద్రాలకు ఆయాలు ఖాళీగా ఉన్నాయి. బాలకిస్ట పురం, రేచింతల, తూంపల్లి, మొట్లంపల్లి, మొదలగు కేంద్రాలలో ఆయాలు ఖాళీలు ఉన్నాయి.

అమరచింత మండలంలో.. మండలంలో 3టీచర్ పోస్టులు, 9 ఆయా పోస్టులు ఖాళీ గలవు. అమరచింత పట్టణంలో ఒక కేంద్రానికి టీచర్ పోస్టు ఖాళీగా ఉంది అదేవిధంగా పీజేపీ, ఈర్లదిన్నె, కేంద్రాలకు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా ఆయా పోస్టులు, అమర చింత పట్టణంలో 2, ధర్మపురం, నందిమల్ల లో 2 పోస్టులు, ఈర్లదిన్నె, సింగంపేట, తూక్యా నాయక్ తండా, పీజేపీ లలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధికము ఆయా పోస్టులు ఖాళీలి అంగన్వాడి కేంద్రాలలో ఎక్కువ కేంద్రాలలో (ఆయా) హెల్పర్ పోస్ట్ లు ఎక్కువగా ఉన్నాయి. వయసు ఎక్కువగా కావడంతో అధిక మొత్తంలో ఆయాలు రిటర్మెంట్ కావడంతో ఖాళీలు ఏర్పనవి.నియామకాల ప్రక్రియ2002 సంవత్సరములు ఈ ప్రాంతంలో ఏర్పడిన కేంద్రాలు. మొదటిలో స్థానిక ప్రజాప్రతినిధులు సూచించిన వారికి నియామకాలు జరిగినాయి. కానీ రాను రాను నీ అమ్మకాలలో రాజకీయ ఎక్కువగా ఉన్నారా అంటూ నేరుగా ఆన్లైన్ ప్రక్రియ మొదలుపెట్టారు. ప్రస్తుతం ఆన్లైన్ ద్వారా నియమకాలు కొనసాగిస్తున్నారు.జిల్లా ఒక యూనిట్ గా తీసుకొని జిల్లా ప్రాజెక్టు అధికారి నోటిఫికేషన్ జారీ చేస్తారు, ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరిస్తారు. ఒక కేంద్రానికి ,ఒక్కొక రిజర్వేషన్ నిర్వహించడం జరుగుతుంది, ఆ గ్రామంలోని నివాసులై, ఆ కేటగిరికి చెందిన వారే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది, విద్యా అర్హత అధికం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది, విద్యార్హతలు మార్కులు ఎక్కువగా ఉన్నవారిని ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను గుర్తిస్తారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తుదారుల అత్యధిక విద్యార్హత, మార్కులు ఉన్న వారిని సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతుంది, ఆ తదుపరి నియామక ప్రక్రియ నియాకామాకం చేపడతారు. వీటిలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదు. చాల కాలంగా చాలా కేంద్రాలలో ఆయా పోస్టులు ఖాళీగా ఉండటంతో అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యేవారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో వారి కష్టాలు త్వరలో తీరనున్నాయి. కేంద్రంలో టీచర్ ఒక్కరే ఉండటం వలన కార్యాలయాలలో సమావేశాలకు కేంద్రాలలో వంట నిర్వహణ ఒకరే చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా రానున్న ఎన్నికల దృశ్య ప్రభుత్వం బిఎల్ఓ విధులు కూడా నిర్ణయించడంతో అటు బిఎల్ఓ, ఇటు కేంద్రాల నిర్వహణతో సతమతమవుతున్న అంగన్వాడి టీచర్లకు ఖాళీల భర్తతో కొంత ఉపశమనం కలగనుంది.

# తగ్గుతున్న భూగర్భ జలమట్టం

- తాగునీటికి ముందస్తు చర్యలు అవసరం
- భూగర్భ జల మట్టం పూర్తిగా తగ్గుముఖం
- పూర్తిగా ఆగుతున్న బోర్ మోటార్లు
- వరి చేండ్లకు నీళ్లు సరిపోక ఇబ్బందులు పడుతున్నరైతులు

నవతెలంగాణ-దోమ

మండలంలో భూగర్భ జల మట్టం తగ్గుతుంది. రానున్న వేసవి మార్చి, ఏప్రిల్, మే3 నెలలలో తాగునీటికి ఎద్దడి లేకుండా ముందస్తు అధికారులు చర్యలు తీసుకుం టున్నారు. గత ఏడాది 2024 జనవరిలో 18.16 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉన్నాయి. ఈ ఏడాది 2025 జనవరిలో 14.68 మీటర్ల లోతున ఉన్నట్లు తెలంగాణ గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులు చెప్తున్నారు. దాదాపు (మైనస్ 4.02) మీటర్లు గత ఏడాది కంటే తక్కువ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. చెరువులలో నీళ్లు తగ్గుముఖం పట్టాయి. కుంటలలో మాత్రమే కనిపిస్తున్నా యి. వరి పొలాల్లో దాదాపు పొట్ట దశలకు వచ్చాయి. రెండు మాసాలు వరి చేండ్లకు నీళ్లు అవసరముంది. కానీ బోర్లు ఇప్పుడే సన్నగా ఆగిపోస్తున్నాయి. కొన్ని గ్రామాలలో వరి చేండ్లకు నీళ్లు సరిపోక రైతులు ఇబ్బందులు పడుతు న్నారు. పెట్టిన పెట్టుబడులు వస్తాయో రావో అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**తాగునీటి సమస్య వచ్చే సూచనలు..?**

గత ఏడాది కంటే ఈ సంవత్సరం తాగునీటి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నట్లు ప్రజలు భావిస్తున్నారు. తాగునీటి కోసం అధికారులు ప్రత్యేక నిధులు కేటాయిం చాలని, మిషన్ భగీరథ నీళ్ల కేటాయింపు ప్రకారం సరఫరా చేసి తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా మం డల, గ్రామస్థాయి అధికారులు చూడాలని ప్రజలు కోరు తున్నారు. వేసవి సమిపిస్తున్న నేపథ్యంలో గ్రామల్లో నీటి కొరత లేకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి సమస్య తలెత్తకుండా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




### పంట పెట్టుబడికి అప్పుచేశా..



మూడు ఎకరాల పొలంలో బోరు ఉండడంతో రెండు ఎకరాల వరి సాగుచేశా. పంట ప్రారంభం లో బోరులో నీళ్లు బాగానే ఉన్నా యి. నారుపెట్టడం, కలుపుతీయ డం పనులకు బాగానే వ్యయమైంది. పంటదిగుబడి కో సం ఎరువులు కూడా వేశాం. చీడపీడల నుంచి కాపాడు కొనేందుకు మందులు పిచికారీ చేశాం. ప్రస్తుతం వరి పొట్ట దశకు వస్తుంది. ఇంతలోనే బోరులో నీళ్లు పూర్తిగా అడుగంటాయి. రోజురోజుకూ పంటఎండుతోంది. నానా అప్పులుచేసి ఎన్నో ఆశలతో పంటసాగు చేస్తే భూగర్భ జలాలు అడుగంటి పోయి చివరికి జీవారసులకు పశుగ్రాసంగా మరే అవకాశం కనిపిస్తుంది. పెట్టిన పెట్టుబడులు మట్టిలో పోసేటట్లు సూచనలు కనిపిస్తుంది.

-జకారం నారాయణ, రైతు దోమ





# ఉపాధి కూలీలకు సౌకర్యాలు కరువు

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు మండలం లో ముమ్మరంగా కొనసాగుతున్నాయి ఉపాధి కూలీల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది అధికారులు కూలీలకు పనులు కల్పించడంలో బిజీగా ఉన్నారు మరోపక్క ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు**

- తాగడానికి నీరు కరువు
- కనీసం టెంట్ నీటి సౌకర్యం నిల్

నవ తెలంగాణ - ఊట్కూర్



పని ప్రదేశంలో నీటి సౌకర్యం లేకపోవడంతో త్రాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది కూలీలు తాగునీటికి బాటలో తీసుకువచ్చిన వేసవికాలం కావడంతో తాగునీలు అయిపోయిన తర్వాత మళ్లీ త్రాగడానికి మంచినీళ్ల లేని పరిస్థితి ఏర్పడింది త్రాగునీటి కోసం పని విడిచిపెట్టి అని ప్రదేశం నుండి దూరంలో ఉన్న బోరుబావులకు ఆశ్రయించి కడవ లో( బిందే) లో నీళ్ల తీసుకుని వచ్చే పరిస్థితి దాపురించింది రాబోయే రోజుల్లో మరింత ఎండలు ఎక్కువగా ఉంటాయని కూలీలకు మంచినీళ్ల దొరకలేని పరిస్థితి లేకపోలేదని కూలీలు ఆందోళన చెందుతున్నారు గతంలో ఉపాధి పని ప్రదేశంలో ఉపాధి కూలీల వెంట నీళ్ల త్రాగించడానికి ఒక వ్యక్తికి పెట్టి నీళ్ల త్రాగించేవారు ప్రస్తుతం దాదాపు 10 సంవత్సరాలు నుండి ఈ పరిస్థితి లేకపోవడంతో వేసవికాలం వస్తేనే త్రాగునీటిని గుర్తు చేసుకుంటూనే భయమేస్తుందని ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారు పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం కల్పిస్తే ఎంతో మేలు ఉంటుందని అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు వీటిపై సంబంధిత అధికారులు మాట్లాడుతూ పని ప్రదేశంలో తాగునీరు కూలీలు వెంటనే తీసు కోని రావాల్సింది ఉంటుందని పేర్కొంటున్నారు

**కనీసం టెంట్ నీటి సౌకర్యం నిల్**

ఉపాధి పని ప్రదేశంలో వేసవిలో టెంట్ సౌకర్యం కల్పించాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు పని ప్రదేశంలో పని చేసిన తర్వాత కొంతసేపు కుర్చువాలన్న టెంట్ సౌకర్యం లేకపోవడంతో చెట్లు ఎక్కడ ఉన్నాయో గుర్తించి దగ్గర్ లో చెట్లు ఉంటే చెట్ల కింద కూర్చునే పరిస్థితి ఏర్పడిందని కూలీలు వాపోతున్నారు ప్రభుత్వం స్పందించి పని ప్రదేశంలో టెంట్లు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కూలీలు విజ్ఞప్తి చేస్తున్నారు

**పారాలు పంపిణీ చేయాలి**

ఉపాధి పనులు చేసే ఉపాధి కూలీలకు గడపరాలు సలేకేలు పంపిణీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధి కూలీలు పేర్కొంటున్నారు గడపరాలు సాల్కెలు సరిగా లేకపోవడంతో వేరే వారి నుండి తీసిన వచ్చి ఉపాధి పనులు చేసుకునే పరిస్థితి దాపురించిందని చిన్న పొర్ల గ్రామం ఉపాధి కూలీ బిజ్వా ర్ చిన్న కిష్టమ్మ పేర్కొన్నది గతంలో గడపారాలు పంపిణీ చేసేవారని 15 రోజులకు ఒకసారి గడ్డపారాలను మంచిగా చేసుకోవడానికి డబ్బులు కూడా వచ్చే వచ్చేవి అని దాదాపు గత పది సంవత్సరాల నుండి గడ్డపారాలు వాటిని మంచి చేయడానికి ఎలాంటి డబ్బులు రావటం లేదని కూలీలు వాపోతున్నారు ప్రభుత్వం స్పందించి ఉపాధి కూలీలకు కావలసిన పనిముట్లు సౌకర్యాలు కల్పించాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

# మేస్త్రీ పని చేస్తూ యూజీసీ నెట్ ఉత్తీర్ణత

- గోపి కృష్ణకు అభినందనల వెల్లువ
- పలువురికి ఆదర్శంగా నిలిచిన గోపిక్రిష్ణ
- అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్‌బాబు

నవతెలంగాణ-కొడంగల్



పట్టుదల ఉంటే చదువుకు పేదరికమనేది అడ్డు కాదని చదవాలని తపన ఉంటే కుటుంబ పరిస్థి తులు చదువుకు ఆటంకమేకాదని దౌల్తాబాద్ మండలం బిచ్చల్ గ్రామానికి చెందిన గోపి కృష్ణ నిరూపించాడు. గోపికృష్ణ తాపీమేస్త్రీ పనిచేస్తూ చదువుపైన ఉన్న మక్కువతో ఎండకు వానకు చెమటను చిందిస్తు అహోరాత్రులు శ్రమిస్తూ ఉన్నతంగా నిలబడాలన్న తపనతో యూజీసీ వెలువడించిన నెట్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించాడు. హెచ్‌సీయూ లో ఎంఏ తెలుగు పూర్తి చేసిన గోపికృష్ణ ప్రస్తుతం జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తూ కుటుంబంపై ఆధారపడకుండా చదువుపై ఉన్న మక్కువతో నెట్ ఉత్తీర్ణత సాధించాడు. గోపికృష్ణ తల్లిదండ్రులు నర్సప్ప, నర్సమ్మలు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. యూజీసీ వెల్లడించిన నెట్‌ఫలితాలలో ఉత్తీర్ణత సాధించడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యు లు, బంధువులు, అంబేద్కర్ యువజన సంఘం నియోజ కవర్గ అధ్యక్షులు రమేష్ బాబులు గోపికృష్ణకు అభినంద నలు తెలిపారు. గోపికృష్ణ పలువురికి మార్గదర్శకుడు అయ్యాడని పలువురు అభిప్రాయపడుతూ ప్రశంసల జల్లు కురిపించారు.